క్లుప్తంగా

గుంజిళ్లు శిక్ష కాదు.. యోగా



డిచ్‌పల్లి: గుంజిళ్లు తీయడం శిక్ష కాదని యోగా వంటిదని, దీంతో చురుకుదనంతోపాటు జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని రాష్ట్ర అవార్డు గ్రహీత, గుంజిళ్ల మాస్టర్‌గా ప్రసిద్ధిగాంచిన అందె జీవన్ రావు తెలిపారు. మండలంలోని సుద్దులం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన 'సూపర్ బ్రెయిన్ యోగా' అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సూపర్ బ్రెయిన్ యోగా అనేది గుంజిళ్ల మెరుగైన విధానమని, ఈ యోగాతో మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని తెలిపారు. ఈ అంశంపై తాను రూపొందించిన వీడియోను ప్రదర్శించినారు. అనంతరం ఆయనను హెచ్‌ఎం గంగారామ్, ఉపాధ్యాయులు సన్మానించారు. ఉపాధ్యాయులు రాజేశ్వర్, ప్రదీప్, తిరుపతిరావు, సాయన్న, భారతి, నీలాబాయి, సునీత, రమేష్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

నిజామాబాద్ రూరల్: పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని రూరల్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు అశోక్, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన అప్పట్లో చేసిన పనులపై పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయంపై సోమవారం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయిన నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే బీఆర్‌ఎస్ సర్పంచ్‌లును పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం బాధకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.

వేతనాలు పెంచి ఇవ్వాలి



నిజామాబాద్ సిటీ: ఆశ కార్యకర్తలకు వేతనాలు నెలకు రూ.18 వేలు పెంచి ఇవ్వాలని సీఐటీయూ ప్రతినిధి నూర్జహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ తెలిపారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈమేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆమె డీఎంహెచ్‌వోకు వినతిపత్రం సమర్పించారు. ఈనెల 19న రాష్ట్ర బస్సుజాత నగరానికి రానుందని, ఇందులో ఆశ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. సుకన్య, సారా, రేవతి, హసీనా, పర్వీన్, స్వప్న, సరిత పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్ సిటీ: మధ్యాహ్న భోజన(ఎండీఎం) కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ప్రతినిధి నూర్జహాన్ కోరారు. ఈమేరకు నగరంలో సోమవారం సమస్యల పరిష్కారం కోసం కార్మికులతో కలిసి ఆమె నిరసన దీక్ష చేపట్టారు. కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం ఇవ్వాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు సుదర్శన్‌రెడ్డి, హరిశంకర్, శ్రీనివాస్, శేఖర్, చామంతి, లక్ష్మి, నన్నే సాబ్, సుజాత, శిరీష, శివకల, జయమ్మ, మల్లమ్మ, సాయమ్మ పాల్గొన్నారు.

సాకర్యాలు మెరుగుపరచాలి



నిజామాబాద్ సిటీ: నగరంలోని ధర్నాచౌక్‌లో వసతులు మెరుగుపర్చాలని సీపీఎం నాయకులు రమేష్‌బాబు కోరారు. ఈమేరకు సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రమేష్‌బాబు మాట్లాడుతూ.. నిజామాబాద్ కలెక్టరేట్ దగ్గర నిరసనలు చేస్తే అక్రమ కేసులు నమోదుచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ధర్నాచౌక్‌ను చదును చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని, పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, రాములు పాల్గొన్నారు.

ఎస్సీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులు కోరారు. ఈమేరకు వారు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. నాయకులు గంగాధర్, మురళి తదితరులు ఉన్నారు.

సమస్యలు తీరేదెన్నడో?

- విలీన గ్రామాల్లో అధ్వానంగా డ్రెయినేజీలు
- కంకరతేలిన రోడ్లు
- ఇబ్బందుల్లో ప్రజలు



గూపన్‌పల్లి శివారులో నిలిచిన మురుగునీరు



కంకరతేలిన రోడ్లు

రోడ్డుపై పారుతున్న మురుగునీరు

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని పలు గ్రామాలు కార్పొరేషన్‌లో విలీనమైనా సమస్యలు పరిష్కారం కావడంలేదు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు, పాలకులకు విన్నవించినా పరిష్కరించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

రూరల్ మండలంలోని గూపన్‌పల్లి, గంగాస్థాన్ ఫేజ్–1, 2, మారుతీ నగర్, ముబారక్‌నగర్, కంఠేశ్వర్ బైపాస్, కాలూర్, ఖానాపూర్, మహ్మద్ నగర్, భాగ్యనగర్ కాలనీలు నగర కార్పొరేషన్‌లో విలీనమయ్యాయి. గ్రామాలు డివిజన్లుగా మార్పు చెందినా సమస్యలు మాత్రం తీరడం లేదు. ఆయా ప్రాంతాల్లోని ఖాళీ ప్రదేశాల్లో మురుగునీరు నిలిచి ఉండటంతో పరిసరాలు అధ్వానంగా మారాయి. డ్రెయినేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతోపాటు చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. పలు ప్రాంతాల్లో మురుగుకాలువలు అస్తవ్యస్తంగా ఉండటంతో మురికినీరంతా రహదారులపై పారుతోంది. దీంతో పరిసరాల్లో దుర్గంధం వెదజల్లడంతోపాటు దోమలు విజృంభిస్తున్నాయి. ఈక్రమంలో తాము అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గంగాస్థాన్‌లో రోడ్లు గుంతమయంగా మారడంతోపాటు కంకరతేలి ప్రమాదకరంగా ఉన్నాయి. గుంతల రోడ్లపై వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి విలీన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



మురికికాలువల్లో పేరుకుపోయిన చెత్తచెదారం

మరమ్మతులు చేపట్టాలి..

గంగాస్థాన్ ఫేజ్–1లోని రోడ్లపై మురికినీరు ప్రవహిస్తుంది. దీంతో ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీల లీకేజీలను అరికట్టి, మరమ్మతులు చేయించాలి.

– నర్సయ్య, గంగాస్థాన్

అధికారులు స్పందించాలి..

గూపన్‌పల్లి పరిధిలో డ్రెయినేజీలు అధ్వానంగా ఉన్నాయి. మురికినీరు నిలిచిపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. అలాగే దోమల విజృంభనతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

– లక్ష్మణ్, గూపన్‌పల్లి

పీఎం, ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: నగరంలోని బీజేపీ కార్యాలయం వద్ద సోమవారం ప్రధాని మోదీ, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ చిత్రపటాలకు పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు నవోదయ విద్యాలయాలను మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. జిల్లాలో జాతీయ రహదారులు, ఆర్‌వోబీలు, యూఆర్‌బీలు, ఇతరత్ర అనేక అభివృద్ధి పనులు కేంద్ర సహకారంతో కొనసాగుతున్నాయని అన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాదాల నరేష్, నాయకులు పిల్లి శ్రీకాంత్, పల్నాటి కార్తీక్, రచ్చ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యాన్ని అందించాలి



నగరంలో నిరాహార దీక్ష చేపట్టిన నాయకులు

నిజామాబాద్‌అర్బన్: పేద ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యాన్ని, ఇళ్లను అందించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్, జిల్లా అధ్యక్షుడు మహిపాల్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం ధర్నాచౌక్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలన్నారు. అలాగే 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గత కొన్ని రోజుల క్రితమే ఈ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందించామన్నారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆమరణ నిరాహార దీక్షచేపట్టామన్నారు. పార్టీ నాయకులు ప్రేమ్‌కుమార్, ప్రశాంత్, మురళి, సుభాష్, గంగాధర్, మహేష్, కైలాస్, నిశాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఎల్లన్న వర్ధంతి సభ

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు పిట్ల ఎల్లన్న 33వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్లన్న చిత్ర పటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎల్లన్న పోరాటాలను కొనియాడారు. నాయకులు ఆకుల పాపయ్య, వేల్పూర్ భూమయ్య, బాలయ్య, సూర్యశివాజీ, అబ్దుల్, కారల్‌మార్క్స్, పద్మ, సంజీవ్, భూమేష్, గులాం హుస్సేన్, గంగాధర్, నర్సాగౌడ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన మేకల హరీష్ ఇటీవల దుబాయ్‌లో గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి సోమవారం గ్రామానికి చెందిన యువజన సంఘాల సభ్యులు విరాళాలు సేకరించి నగదును అందించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.62,300 ఆర్థిక సాయం అందజేశారు. యూత్ సభ్యులు వినోద్ రెడ్డి, రాజు, ఆనంద్, అబ్బన్న, బుజ్జి, సృజన్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం



సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన ఏషాల మహేందర్ ఇటీవల యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయనను సోమవారం నిజామాబాద్ టాటా మోటార్స్ షోరూం చైర్ పర్సన్ జయ సన్మానించారు. బాలరాజు నాయక్, రాజేశ్వర్ గౌడ్, మాన్‌సింగ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలంబన వృద్ధాశ్రమంలో అన్నదానం



నిజామాబాద్ అర్బన్: నగరంలోని వివేకానంద విద్యాలయం 2002–2003 బ్యాచ్ గురుశిష్యుల బృందం సోమవారం ముబారక్‌నగర్ వద్ద గల ఆలంబన వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈనెల 29న 2002–2003 బ్యాచ్ గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. హెచ్‌ఎం రవికాంత్, ఉపాధ్యాయులు సతీష్, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో..

నిజామాబాద్ రూరల్: నగరంలోని స్నేహసొసైటీలో సోమవారం జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు మనుమడి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిన్నారులతో కేక్ కట్ చేయించి, అన్నదానం నిర్వహించారు. సొసైటీ పిల్లలకు అండగా ఉంటామని విఠల్‌రావు తెలిపారు. రమణరావు, తెలంగాణ శంకర్, సిద్దయ్య, జ్యోతి తదితరులు ఉన్నారు.

తాజా మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని ఆకుల కొండూర్, గుండారం తాజా మాజీ సర్పంచులు అశోక్, లక్ష్మన్‌లను సోమవారం ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్‌హెచ్‌వో మహ్మద్‌ఆరీఫ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో పంచాయతీ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని తాజామాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా, వారిని వెళ్లకుండా అరెస్టు చేసినట్లు తెలిపారు.

రిటైర్డ్ ఉద్యోగులకు క్రీడాపోటీలు

నిజామాబాద్ నాగారం: పెన్షనర్స్ డే వేడుకల్లో భాగంగా సోమవారం నగరంలో రిటైర్డ్ ఉద్యోగులకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు సిర్పా హనుమండ్లు, ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ధర్పల్లి: మండల కేంద్రంలోని శివాలయం వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం, కల్యాణం, హోమం వంటి కార్యాక్రమాలు అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

వైభవంగా మల్లన్న జాతర



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామంలో మల్లన్న స్వామి జాతర సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మల్లన్న ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో భక్తుల సందడి నెలకొంది. ఆలయ కమిటీ, వీడీసీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ సభ్యులు ధను, విజయ్, పుప్పాల శ్రీనివాస్, ప్రసాద్, నందురెడ్డి, బోజన్న, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎస్ఎస్ఆర్ డిస్కవరి పాఠశాలలో ఏబీవీపీ ఇందూర్ విభాగ్ అభ్యాసవర్గా సమావేశాలు సోమవారం కొనసాగాయి. ఈసందర్భంగా సంఘ నాయకులు ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఇందూరు విభాగ్ సంఘటన మంత్రి రాజశేఖర్, కన్వీనర్ శశి, జాతీయ కార్యవర్గ సభ్యుడు శివకుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్‌గౌడ్, ఇందూర్ జిల్లా ప్రముఖ్ ఈశ్వర్, కామారెడ్డి జిల్లా ప్రముఖ గిరి, నగర అధ్యక్షుడు గౌడుగు వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'సాక్షి' కార్యాలయంలో సెమి క్రిస్మస్ వేడుకలు




సమావేశంలో ప్రసంగిస్తున్న పాస్టర్ రమేష్.. పాల్గొన్న ఉద్యోగులు, సిబ్బంది

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి శివారులోగల సాక్షి నిజామాబాద్ యూనిట్ కార్యాలయంలో సోమవారం సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు, సిబ్బంది కేక్ కటింగ్ చేశారు. అనంతరం సామూహిక సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మహేష్, ఇతర ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో 671 మంది హాజరు



తెయూలోని పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు

తెయూ(డిచ్‌పల్లి): మండల పరిధిలో సోమవారం రెండోరోజు నిర్వహించిన టీజీపీఎస్సీ గ్రూప్–2 పరీక్షలకు 671మంది హాజరయ్యారు. మండలంలోని తెలంగాణ యూనివర్సిటీతో పాటు ధర్మారం(బి) గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్‌గా పరీక్షలు జరిగాయి. ఆయా పరీక్ష కేంద్రాల్లో మొత్తం 1480 మంది హాజరు కావాల్సి ఉండగా 671 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పీడీఎస్‌యూ నాయకుల ముందస్తు అరెస్ట్




డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో పీడీఎస్‌యూ నాయకులు.. జక్రాన్‌పల్లిలో..

తెయూ (డిచ్‌పల్లి): పీడీఎస్‌యూ నాయకులు 'చలో అసెంబ్లీ ముట్టడి'కి పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం తెల్లవారుఝామున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిచ్‌పల్లి పోలీసులు తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పీడీఎస్‌యూ నాయకులు రవీందర్, అక్షయ్, రాకేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడంతో పలుచోట్ల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ సంఘ నాయకుల అరెస్టులను ఒక ప్రకటనలో ఖండించారు. అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జక్రాన్‌పల్లి: పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు అనిల్‌కుమార్‌ను జక్రాన్‌పల్లి పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. పీడీఎస్‌యూ తలపెట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తాము తరలివెళ్లకుండా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



నిజామాబాద్‌నాగారం: వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, నిత్యం క్రీడల్లో సాధన చేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ అన్నారు. నగరంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో గత మూడురోజులుగా కొనసాగుతున్న గోర్ బంజారా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ సోమవారం ముగిసింది. కార్యక్రమానికి తాహెర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రకాష్, గంగారం, ప్రతాప్‌సింగ్, దేవిసింగ్, తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మణ్



నిజామాబాద్‌నాగారం: మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీరడి లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం ఆయనకు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి నియామకపత్రాన్ని అందజేశారు. రెండేళ్ల పాటు ఆయన పదవిలో ఉంటారని, మూడు నెలల వ్యవధిలో రాష్ట్ర, జిల్లా కమిటీలు వేయాలని వారు తెలిపారు. తనకు నియమించిన జాతీయ అధ్యక్షుడు రవికి లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు.

బీఎల్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకట్



నిజామాబాద్ సిటీ: తెలంగాణ రాష్ట్ర బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా దండి వెంకట్‌ను ఎన్నుకున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిద్దిరాములు, ఉపాధ్యక్షులుగా సబ్బనిలత, ఆంజనేయులు, శ్రీశైలం, కార్యదర్శులుగా ఎంఎం గౌడ్, వడ్ల సాయికృష్ణ, సహాయ కార్యదర్శిగా నాగారపు ఎల్లయ్య, కోశాధికారిగా సునీల్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా జగదీష్, గంగాశంకర్, రాజేందర్, సయ్యద్, గంగామణి, చాట్ల పోశవ్వ, కళ, మహిముద్, అరుణ, అజయ్, శ్రీహరి, రాజు ఎన్నికయినట్లు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా సూర్య ప్రకాష్ తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,900	వెండి(కిలో)	94,500
22 క్యారెట్స్	72,890	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	60	90	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	15	30
వంకాయ	30	50	బీట్‌రూట్	40	60
పాలకూర	20	50	కరివేపాకు	50	70
మెంతికూర	25	30	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	40	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-1.30,7.00
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-11.00,4.30, 10.00
స్క్రీన్-3	మిస్‌యూ(తెలుగు)-10.40,1.20, 7.50,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10,10.15
స్క్రీన్-2	ఫియర్(తెలుగు)-11.45 మిస్‌యూ(తెలుగు)-2.20 పుష్ప-2 (తెలుగు)-5.10,9.15
స్క్రీన్-3	ప్రణయ గోదారి(తెలుగు)-11.10 పుష్ప-2(హిందీ)- 2.20 6.25 10.30
స్క్రీన్ -4	పుష్ప-2(హిందీ)-10.00 పని(తెలుగు) -2.05 మిస్‌యూ-5.10 10.35 ఫియర్(తెలుగు)- 10.35
లలితామహల్	మిస్‌యూ (తెలుగు)
దేవి	పని(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)